క్లుప్తంగా

ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి


ప్రచారం చేస్తున్న ఫయాజ్‌బాషా

తాడిపత్రి: ఫ్యాన్ గుర్తుకు ఓటేసి వైఎస్సార్‌సీపీని గెలిపించాలని 2వ వార్డు కౌన్సిలర్, మైనార్టీ నాయకుడు హీరాపురం ఫయాజ్‌బాషా 200 మంది ముస్లింలతో కలసి గురువారం ప్రచారం నిర్వహించారు. అనంతపురం ఎంపీ అభ్యర్థి శంకర నారాయణ, తాడిపత్రి ఎమ్మెల్యే అభ్యర్థి కేతిరెడ్డి పెద్దారెడ్డిని గెలిపించడం ద్వారా తాడిపత్రి ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. మూడో రోజు ఆయన ముస్లిం నాయకులు, కార్యకర్తలుతో కలసి ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. జగన్‌ను మళ్లీ సీఎం చేసుకుంటేనే ముస్లింల అభ్యున్నతి సాధ్యమన్నారు. కార్యక్రమంలో వక్ఫ్‌బోర్డు చైర్మన్ షాషావలి, వైస్ చైర్మన్ చిచ్చా మా బాష, నాయకులు వలి, రియాజ్, షఫి, జునైద్, అస్లాం, షామీర్, చవ్వా రాజశేఖర్‌రెడ్డి, ముస్లింలు పాల్గొన్నారు.

వైవీఆర్‌కు అండగా నిలవండి


ఎన్.కొట్టాలలో ప్రచారం నిర్వహిస్తున్న నైరుతీరెడ్డి, నిషితారెడ్డి

గుంతకల్లు రూరల్: నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నిలిపిన ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డికి ప్రజలు మరోసారి అండగా నిలవాలని ఆయన కూతుర్లు మున్సిపల్ వైస్ చైర్మన్ నైరుతీరెడ్డి, నిషితారెడ్డి విజ్ఞప్తి చేశారు. గురువారం మండలంలోని ఎన్.కొట్టాల, వైటీ చెరువు గ్రామాల్లో ఎంపీపీ బీవీ మాధవి, వైస్ ఎంపీపీ ప్రభావతి ఆయా గ్రామాల నాయకులతో కలిసి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగన్‌ను మళ్లీ సీఎం చేసుకోవాలన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గుంతకల్లు ఎమ్మెల్యేగా వై.వెంకట్రామిరెడ్డిని, ఎంపీగా శంకర నారాయణను గెలిపించాలని విన్నవించారు. మోసకారి చంద్రబాబు మాటలు నమ్మొద్దన్నారు.

జగన్‌ను మరోసారి సీఎం చేసుకుందాం


పాస్టర్లతో కలసి ప్రచారం చేస్తున్న క్రిస్టియన్ మైనార్టీ జిల్లా అధ్యక్షుడు వైపీ బాబు

గుత్తి: సంక్షేమ సారథి వైఎస్ జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని వైఎస్సార్‌సీపీ క్రిస్టియన్ మైనార్టీ జిల్లా అధ్యక్షుడు వైపీ బాబు పిలుపునిచ్చారు. గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో ఉన్న మహర్షి దయానంద గురుకుల పాఠశాల, వికాస్ పాఠశాలలో గురువారం చర్చిల పాస్టర్లు, ప్రైవేట్ ఉపాధ్యాయులు, కార్యకర్తలతో కలసి ఆయన ప్రచారం చేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా వై. వెంకటరామిరెడ్డి, ఎంపీగా శంకరనారాయణను గెలిపించాలని కోరారు. జగన్ మరోసారి ముఖ్యమంత్రి అయితే మరిన్ని సంక్షేమ పథకాలను ప్రవేశ పెడతారన్నారు. కార్యక్రమంలో ఆయా చర్చిల పాస్టర్లు వాసు అనిల్ కాంత్, అబ్రహామయ్య, సాల్మన్ రాజ్, జాకబ్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దారెడ్డిని గెలిపించండి

తాడిపత్రిరూరల్: ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి ఓటు వేసి అభ్యర్థి పెద్దారెడ్డిని గెలిపించాలని ప్రజలను పార్టీ రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి కోరారు. పట్టణంలోని యల్లనూరు రోడ్డులో గురువారం ఆయన ప్రచారం చేశారు. టీడీపీ నాయకుల మాయమాటలు నమ్మొద్దన్నారు. సంక్షేమ పథకాలు అమలు కావాలంటే జగన్‌ను మరోసారి సీఎం చేసుకుందామన్నారు. అనంతరం రషీద్ కాలనీలో జరిగిన విందులో పాల్గొన్నారు.

యర్రగుంట్లలో వనభోజనాలు


రాముడి చిత్రపటాన్ని ఊరేగిస్తున్న గ్రామస్తులు

గార్లదిన్నె: మండలంలోని యర్రగుంట్లలో గురువారం ప్రజలు వనభోజన కార్యక్రమం నిర్వహించారు. శ్రీరామనవమి పండుగ మరుసటి రోజు గ్రామంలో వనభోజనాలు నిర్వహించడం ఆనవాయితీ. గ్రామస్తులు ఉదయాన్నే వంట సామగ్రి గంపలో వేసుకుని సమీపంలోని పొలాల్లోకి వెళ్లి అక్కడే భోజనాలు చేసుకుని సాయంత్రం వరకూ ఉల్లాసంగా, ఉత్సాహంగా గడిపారు. సాయంత్ర మళ్లీ గంప తలమీద పెట్టుకుని రాముని చిత్ర పటంతో ఊరేగింపుగా ఇళ్లకు చేరారు.

మద్యం బాటిళ్ల స్వాధీనం

పెద్దవడుగూరు: మండలంలోని కోనాపురంలో అక్రమంగా మద్యం బాటిళ్లను విక్రయిస్తున్న రాఘవ అనే వ్యక్తిని గురువారం అరెస్ట్ చేసినట్లు ఎస్‌ఐ శ్రీనివాసులు తెలిపారు. అతడి నుంచి ఆరు క్వార్టర్ బాటిళ్లు స్వాధీనం చేసుకున్నామన్నారు.

సంక్షేమ సారథి జగన్‌ను ఆశీర్వదించండి

• ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి


కొత్తపేటలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి


గుత్తి ఆర్ఎస్‌లో వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ, జనసేన కార్యకర్తలు

గుత్తి రూరల్: సంక్షేమ సారథి ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి కోరారు. గురువారం మండలంలోని కొత్తపేట, తురకపల్లి, రజాపురం గ్రామాల్లో ఎమ్మెల్యే ప్రచారం చేశారు. ఆయా గ్రామాల్లో ప్రజలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గుంతకల్లు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో తాగునీటి సమస్య, సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణాలు పూర్తి చేశామన్నారు. సీఎం జగన్ మహిళలకు పెద్దపీట వేసి అన్ని పథకాలు వారికే అందించారన్నారు. ఎంపీగా శంకర్‌నారాయణ, ఎమ్మెల్యేగా తనను ఫ్యాన్ గుర్తుకు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు గురుమస్తాన్, సుందరమ్మ, విజయలక్ష్మి, కర్లకుంట రమేష్‌బాబు, చిన్న అంజనేయులు, గోపాల్, ఎంపీపీ విశాలాక్షి, వైస్ ఎంపీపీ తిరుపాలమ్మ, నాయకులు రాముయాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, మండల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి, మల్లయ్యయాదవ్, ప్రవీణ్, సుభాష్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మిరెడ్డి, హనుమంతురెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, ఎంసీ నాగరాజు తదితరులుపాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక

గుత్తి మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన తెలుగుదేశం, జనసేన పార్టీలకు చెందిన ముస్లిం మైనార్టీలు, పలువురు నాయకులు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. గురువారం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి, మండల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డిల ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన యాదుల్లా, షాజహాన్, కరీముల్లా, రైల్వే మహబూబ్‌బాషా, సయ్యద్‌వలి, షబ్బీర్, ఖాజా, కాశింపీరా, రసూల్‌తో పాటుగా 24 కుటుంబాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు వైఎస్సార్ సీపీ తీర్థం పుచ్చుకున్నారు.

గుత్తిలో టీడీపీకి భారీ దెబ్బ

గుత్తి: గుత్తిలో టీడీపీ, జనసేనకు భారీ దెబ్బ పడింది. టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్ సీపీలోకి క్యూ కట్టారు. గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి సమక్షంలో గురువారం సుమారు 700 టీడీపీ, జనసేన కుటుంబాలు వైఎస్సార్ సీపీ తీర్థం పుచ్చుకున్నాయి.

గుత్తి ఆర్ఎస్‌లో.. 5,6 వార్డులకు చెందిన సుమారు 150 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. ఎమ్మెల్యే వై. వెంకటరామిరెడ్డి, సీనియర్ నాయకుడు బళ్లారి రాజ్‌కుమార్ రెడ్డి సమక్షంలో టీడీపీ, జనసేన నాయకులు గద్దల మస్తాన్, షాకీర్ ఆధ్వర్యంలో 150 కుటుంబాలు వైఎస్సార్ సీపీ తీర్థం పుచ్చుకున్నాయి. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ వైఎస్ చైర్మన్ బిందె వరలక్ష్మి, జెడ్పీ మాజీ సభ్యుడు ప్రవీణ్ కుమార్ యాదవ్, పట్టణ, మండల కన్వీనర్లు పీరా, గోవర్ధన్‌రెడ్డి, కౌన్సిలర్లు ఖాజా ఖాన్, రాజేశ్వరి, వరదరాజులు, ఫరూక్, కేవీ రమణ, జిల్లా నాయకులు మధుసూదన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి గురు ప్రసాద్ యాదవ్, ఉపాధ్యక్షుడు సీవీ రంగారెడ్డి, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి బేడల వెంకటరాముడు, మైనార్టీ నాయకులు జీఎం బాషా తదితరులు పాల్గొన్నారు.

గుత్తిలో.. మాజీ ఎంపీపీ కోనా మురళీధర్‌రెడ్డి స్వగృహం వద్ద 11, 22వ వార్డులకు చెందిన సుమారు 500 టీడీపీ కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరాయి. అన్వర్, వరిగడ్డి షాషావలి ఆధ్వర్యంలో 500 టీడీపీ కుటుంబాలు ఎమ్మెల్యే సమక్షంలో వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. అలాగే బ్రాహ్మణపల్లికి చెందిన టీడీపీ నాయకుడు, ఉప సర్పంచు నారపరెడ్డితో పాటు పలువురు టీడీపీ కార్యకర్తలు వైఎస్సార్ సీపీలో చేరారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి, పట్టణ, మండల సచివాలయ కన్వీనర్లు రంగస్వామి, సుభాష్‌రెడ్డి, సీనియర్ నాయకులు కోనా నిషాంత్ రెడ్డి, షఫి, వెల్డింగ్ రవూఫ్, రంగారెడ్డి, శివ, రాము తదితరులు పాల్గొన్నారు.

గుత్తిలోని తాడిపత్రి రోడు(18వ వార్డు)లో.. పట్టణంలోని తాడిపత్రి రోడ్డు(18వ వార్డు)లో టీడీపీ, జనసేన నుంచి సుమారు 50 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరాయి. బలిజ సంఘం పట్టణ అధ్యక్షురాలు, టీడీపీ నాయకురాలు కందుల హేమలత, కవిత ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ అశ్వ రాముడు, జిల్లా ఉపాధ్యక్షులు సీవీ రంగారెడ్డి, నాయకులు మైనుద్దిన్, అశ్వ మారెన్న, అశ్వ చిన్న మారెన్న, అశ్వ నాగప్ప, మాజీ ఎంపీటీసీ సురేష్, దస్తగిరి, చెన్నాజీ, కేవీ రమణ, బేల్దారి అన్వర్, కాంతారెడ్డి, గ్రానైట్ శివ, కొత్తపేట రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక

గుంతకల్లుటౌన్: పట్టణంలోని 32వ వార్డుకు చెందిన ఇండిపెండెంట్ కౌన్సిలర్ అభ్యర్థి ఖాజావలితో పాటు 20 మంది వైఎస్సార్‌సీపీలోకి చేరారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి ఖాజావలితో పాటు రహిమాన్, యూసుఫ్, భీమేష్, బాబా, షేక్షావలి, బాషా, మిన్నూ, ఖాజాలకు కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో వార్డు పార్టీ నాయకులు డిష్ బాబు, డిష్‌ఖాజా తదితరులు పాల్గొన్నారు. పార్టీ విజయానికి కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు.

ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

గుంతకల్లు: సార్వత్రిక ఎన్నికలకు కావాల్సిన ఏర్పాట్లు అన్ని పూర్తి చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వాకా శ్రీనివాసులురెడ్డి తెలిపారు. గురువారం స్థానిక రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఆయన ఎన్నికల గెజిట్ నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ గురువారం నుంచి నామినేషన్ల స్వీకరణకు శ్రీకారం చుట్టామన్నారు. కాగా గుంతకల్లు అసెంబ్లీకి సంబంధించి తొలిరోజు ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదన్నారు.

నాలుగు మాసాల్లో ఇంటింటికీ నీరు: వైవీఆర్

గుత్తి: గుత్తి మున్సిపాలిటీలో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కారం చేస్తాం. కేవలం నాలుగు మాసాల్లో తాగునీటిని ఇంటింటికి సరఫరా చేయిస్తామని గుంతకల్లు ఎమ్మెల్యే వై. వెంకటరామిరెడ్డి అన్నారు. గుత్తిలోని మాజీ ఎంపీపీ కోనా మురళీధర్‌రెడ్డి ఇంట్లో గురువారం సీనియర్ నాయకులు శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బిందె వరలక్ష్మి, జెడ్పీ మాజీ సభ్యుడు ప్రవీణ్‌కుమార్ యాదవ్, కోనా లత , కోనా నిషాంత్ రెడ్డితో కలసి ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడారు. రూ. 173 కోట్లతో మిడ్ పెన్నార్ నుంచి తాగునీటిని గుత్తి మున్సిపాలిటీకి తీసుకురావడానికి ప్రయత్నించామన్నారు. అయితే 70 శాతం పనులు పూర్తి అయ్యాక కాంట్రాక్టర్ దుబాయికి వెళ్లిపోయాడన్నారు. అయినా తాగునీటి సమస్య పరిష్కారానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇప్పటికే పామిడి, గుత్తిలో 12 బోర్లు ఏర్పాటు చేశామన్నారు. ట్యాంకర్లతో నీటిని సరఫరా చేయిస్తున్నామన్నారు. మరోనాలుగు మాసాల్లో రీ టెండర్లు పిలిచి మిడ్ పెన్నార్ తాగునీటి ప్రాజెక్ట్ పనులు పూర్తి చేసి కొళాయిలకు నీటిని వదులుతామన్నారు. గుంతకల్లు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న గుమ్మనూరు జయరాం తాగునీటి సమస్యను పరిష్కారం చేస్తానని ఊకదంపుడు, ఉత్తుత్తి హామీలు ఇస్తున్నాడన్నారు. మరోసారి తాను ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలవబోతున్నానని ధీమా వ్యక్తం చేశారు.

జగన్‌ను గెలిపించి కూటమికి బుద్ధి చెప్పండి

• ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి


దేవుని ఉప్పలపాడులో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

పెద్దపప్పూరు: ఫ్యాన్‌గుర్తుకు ఓటేసి జగనన్నను గెలిపించడంతో పాటు కూటమికి బుద్ధి చెప్పాలని తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి కోరారు. గురువారం ఆయన మండలంలోని చీమలవాగుపల్లి, నరసాపురం, పెండేకల్లు, కుమ్మెత, సుంకేసులపల్లి, అత్తిరాలదిన్నె ,కొట్టాలపల్లి, కమ్మవారిపల్లి, పసలూరు, గార్లదిన్నె, బొందలదిన్నె, కొండాపురం, చెర్లోపల్లి, దేవునిఉప్పలపాడు, రెడ్డిపల్లి, చిన్నయక్కలూరు, పెద్దయక్కలూరు గ్రామాల్లో ప్రచారం చేశారు. ఆయా గ్రామాల్లోని ప్రజలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ 35ఏళ్ల జేసీ సోదరుల పాలనలో ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో చిచ్చుపెట్టి ఎంతోమందిని కేసుల్లో ఇరికించారన్నారు. జేసీ సోదరులు గ్రామాల్లోకి వచ్చి ఓటు అడిగిన పాపాన పోలేదన్నారు. వారిని నమ్మి ఎంతో మంది జీవితాలు నాశనమైన విషయం ప్రతి ఒక్కరూ గుర్తుకు తెచ్చుకోవాలన్నారు. 2019లో వైఎస్సార్ ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుంచి ఇప్పటి వరకూ ఎలాంటి రాజకీయ పలుకుబడి లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఆరోగ్యశ్రీద్వారా రూ.25 లక్షల వరకూ పేదలకు ఉచిత వైద్యం అందేలా చర్యలు తీసుకున్నారన్నారు. బాబు పాలనలో చుక్కనీరు లేక దిష్టిబొమ్మల్లా ఉన్న చాగల్లు, పెండేకల్లు, ముచ్చుకోట ప్రాజెక్టులకు జగనన్న ప్రభుత్వం నీరు విడుదల చేయడంతో వేలాది ఎకరాల బీడు భూములు సాగులోకొచ్చాయన్నారు. టీడీపీ పాలనలో జన్మభూమి కమిటీల పనితీరు, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో వలంటీర్ల పనితీరుకు ఎంత వ్యత్యాసం ఉందో అవ్వాతాతలకు తెలుసన్నారు. ఒకప్పుడు పించను డబ్బుల కోసం కిలోమీటర్ల దూరం సచివాలయానికి కాలినడకన వెళ్లి మండుటెండలో పడిగాపులు కాయాల్సి వచ్చేదన్నారు. జగనన్న సచివాలయ, వలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రతి నెలా 1వతేదీ నిద్రలేవకనే వలంటీర్లు ఇంటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేస్తున్నారన్నారు. గత నెల టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి వలంటీర్ల ద్వారా పింఛన్ పంపిణీ చేయకూడదని కోర్టుకు వెళ్లడంతో పింఛన్‌దారులు ఎన్నో అవస్థలు పడ్డారన్నారు. సంక్షేమ పథకాల కొనసాగింపు జగన్‌తోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు రమాదేవి, ఎంపీటీసీలు శంకరయ్య, నాగవేణి, సర్పంచులు వీకే సుమతి, హేమసుందర్ రెడ్డి, రామేశ్వర్ రెడ్డి, కాటమయ్య, ఎంపీపీ వెంకటరామిరెడ్డి, ఉపాధి హామీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వేమనాథరెడ్డి, జిల్లా పార్లమెంటు జనరల్ సెకరట్రీ రవిప్రసాద్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రామ్మూర్తిరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ అమర్‌నాథ రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ పెద్దిరెడ్డి, వాల్మీకి కార్పొరేషన్ రాష్ట్ర డైరక్టర్ సజ్జలదిన్నె రాజు, కోఆప్షన్ సభ్యుడు హాజీవలి, నామనాంకపల్లి రఘునాథ రెడ్డి,సింగిల్ విండో అధ్యక్షుడు అమర్‌నాథ రెడ్డి, యూత్ కన్వీనర్ కమలాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


కొట్టాలపల్లిలో ఫ్యాను గుర్తు చూపుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

మీ చెంతనే ఉంటా.. మీలో ఒక్కడిలా ఉంటా


మద్దలపల్లిలో ప్రచారం చేస్తున్న శింగనమల ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు

• శింగనమల ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు

నార్పల: మీ చెంతనే ఉంటా.. మీలో ఒక్కడిలా ఉంటా.. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి నన్ను ఆదరించండని శింగనమల నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు కోరారు. ప్రచారంలో భాగంగా గురువారం మండలంలోని గడ్డంనాగేపల్లి, వెంకటాంపల్లి, మద్దలపల్లి, నాయనపల్లి, నడిమిదొడ్డి గ్రామాల్లో పర్యటించారు.ఆయనతో పాటు రాష్ట్ర ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎగ్గుల శ్రీనివాసులు, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు సైపుల్లా బేగ్ పాల్గొన్నారు. వారు ఆయా గ్రామాలకు చేరుకోగానే పార్టీ అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని బాణసంచా కాలుస్తూ ఘన స్వాగతం పలికారు. వీరాంజనేయులు ప్రతి ఇంటికీ వెళ్లి అవ్వా తాతలను ఆప్యాయంగా పలకరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. ఆయన మాట్లాడుతూ స్థానికుడిగా ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. చంద్రబాబు గతంలో 2014లో అపద్దపు హామీలిచ్చి గెలిచిన తరువాత చేసిందేమీ లేదన్నారు. టీడీపీ ప్రభుత్వంలో పింఛన్ కోసం అవ్వా తాతలు పడిన కష్టాలు గుర్తుకు చేసుకోవాలన్నారు. జగనన్న అధికారంలోకి రాగానే హామీలన్నీ నెరవేర్చారన్నారు. ప్రజలకు మంచి చేస్తున్న జగనన్నపై ప్రతి పక్ష పార్టీలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయన్నారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి చంద్రబాబును చిత్తుగా ఓడించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎంఎస్ఎంఈ డైరెక్టర్ నిట్టూరు రఘునాథ్‌రెడ్డి, ఎంపీపీ నాగేశ్వరావు, సొసైటీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మిద్దె కుళ్లాయప్ప, వ్యవసాయ మండలి అధ్యక్షుడు నాగలింగారెడ్డి, నాయకులు మొరుసు రమణారెడ్డి, సంజీవరెడ్డి, మాజీ సర్పంచు రేగాటి వెంకటరాముడు, కొండారెడ్డి, పెద్దిరెడ్డి, రఘునాథ్ రెడ్డి, కిష్ట, లక్ష్మిరెడ్డి, పుల్లయ్య పాల్గొన్నారు.

నేడు ‘మన ఊరికి మన వీరా’

యల్లనూరు: మండలంలోని కల్లూరు, దుగ్గుపల్లి, వెంకటాంపల్లి, వెన్నపూసపల్లి, పాతపల్లి, జంగంపల్లి లో శుక్రవారం శింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం. వీరాంజనేయులు, ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి ప్రచారం నిర్వహిస్తారని జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు ఈశ్వరరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు భోగతి ప్రతాప్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమానికి ఎంపీపీ, పార్టీ మండల కన్వీనర్, కోఆప్షన్ మెంబరు, నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని వారు కోరారు.

సీఎం జగన్‌తోనే అభివృద్ధి, సంక్షేమం


టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో కేతిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి

యాడికి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తనయుడు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. సంక్షేమం ప్రతి ఇంటికీ అందాలంటే తిరిగి ఆయన్ను ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మండలంలోని గుడిపాడు గ్రామంలో గురువారం సాయంత్రం ఆయన ప్రచారం చేశారు. ఈ సందర్భంగా టీడీపీకి చెందిన మధ్యాహ్నం రామకృష్ణ, రామ్మోహన్, రామాంజి, రామచంద్రుడు, శివ, అరవ కంబగిరి, దండు కంబగిరి, యలమ మల్లి, దామోదర్‌నాయుడు, చెన్నయ్య, ఈశ్వరయ్య, అరవ శివన్న కుటుంబాలు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి సమక్షంలో గుడిపాడులో వైఎస్సార్‌సీపీలో చేరారు.

రాయలచెరువులో ప్రచారం

మండలంలోని రాయలచెరువు చందన గేట్ కాలనీలో గురువారం సాయంత్రం వైఎస్సార్‌సీపీ నాయకులు నాగేష్, వెంకటనారాయణ రెడ్డి, ఓబులరెడ్డి రవికాంత్, శివయ్య తదితరులు ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో సర్పంచు దండు సావిత్రి, ఉప సర్పంచు శ్రీనివాసులు, జెడ్పీమాజీ సభ్యుడు వెంకటరామిరెడ్డి, నాయకులు భోగాతి బ్రహ్మానంద రెడ్డి, దండు రాముడు, వాసు, వెంకటరామిరెడ్డి, మాజీ ఎంపీటీసీ చలమారెడ్డి, సంజీవరెడ్డి, రామకృష్ణ, రామచంద్రుడు, రమేష్ నాయుడు, కంబగిరి స్వామి, నరేంద్ర, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

తొలి రోజు ఒక నామినేషన్ దాఖలు


ఈఆర్ఓ రాంభూపాల్ రెడ్డికి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తరఫున నామినేషన్ పత్రాన్ని అందజేస్తున్న హర్షవర్ధన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు

తాడిపత్రి: 2024 సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి నామినేషన్ తొలి రోజు గురువారం ఒక సెట్ నామినేషన్ దాఖలైంది. వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేతిరెడ్డి పెద్దారెడ్డి తరఫున ఒక సెట్ నామినేషన్ పత్రాలను ఆయన కుమారుడు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి, మైనార్టీ సీనియర్ నాయకుడు కౌన్సిలర్ హీరాపురం ఫయాజ్ బాషా, అంబటి రాఘవరెడ్డిలతో కలసి తాడిపత్రి తహసీల్దార్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాంభూపాల్‌రెడ్డికి అందజేశారు. అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి


రాంపురం టీడీపీ నాయకుడు నలపరెడ్డి తదితరులు వైఎస్సార్‌సీపీలో చేరిన దృశ్యం

పెద్దవడుగూరు: ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి సంక్షేమ ప్రదాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలు తోడుగా నిలవాలని తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి కుమారుడు కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి కోరారు. గురువారం మండలంలోని గోపురాజుపల్లి, మొళకతాళ్ల, చిత్రచేడు, రాంపురం, సి. రామరాజుపల్లి గ్రామాల్లో ఆయన ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, ఎంపీటీసీ లు, సర్పంచులు, పలువురు కార్యకర్తలు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా రాంపురం, నాగలాపురం గ్రామానికి చెందిన 15 కుటుంబాలు వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. వారిని సాయిప్రతాప్ రెడ్డి, మండల ఇన్‌చార్జ్ వేణుగోపాల్‌రెడ్డి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. సీఎం జగన్ సంక్షేమ పాలనకు ఆకర్షితులమై పార్టీలో చేరినట్లు రాంపురం నలపరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, పెద్ద ఆదెప్ప, చిన్న ఆదెప్ప, నారాయణస్వామి, చిత్రచేడు భాషా, నాగలాపురం గ్రామానికి చెందిన నారాయణస్వామి, ప్రతాప్ తెలిపారు. కార్యక్రమంలో మండల నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీని వీడి సొంత గూటికి ..


వైఎస్సార్‌సీపీలో చేరుతున్న సుదర్శన్ రెడ్డి

యాడికి: మండలంలోని చింతలాయపల్లెలో టీడీపీ నాయకుడు సుదర్శన్ రెడ్డి గురువారం యాడికిలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ అనుకోని పరిస్థితుల్లో గత ఏడాది టీడీపీ చేరగా అక్కడ సరైన గుర్తింపు ఇవ్వలేదన్నారు. అందుకే టీడీపీని వీడానని మరోసారి జగనన్నను సీఎంగా, కేతిరెడ్డి పెద్దారెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించడానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచు కాసా చంద్రమోహన్, ఉప మండల కన్వీనర్ నారాయణ రెడ్డి, ఎంపీటీసీ నాగరాజు పాల్గొన్నారు.

వలంటీర్ల రాజీనామా

గుంతకల్లుటౌన్: పట్టణంలోని 12, 13, 14, 28 వార్డులకు చెందిన 38 మంది వలంటీర్లు రాజీనామా చేశారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధుల్లా పనిచేస్తూ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేస్తున్న తమను టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నేతలు కించపరిచేలా వ్యాఖ్యలు చేయడమే కాకుండా అనేక నిందలు వేయడాన్ని నిరసిస్తూ ఉద్యోగాలకు రాజీనామా చేశామన్నారు. జగనన్నను గెలిపించడానికి సిద్ధమైన వలంటీర్లను మున్సిపల్ చైర్‌పర్సన్ భవాని, వైస్ చైర్‌పర్సన్ నైరుతీరెడ్డి, కౌన్సిలర్లు పెద్ద వెంకటేశ్వర్లు, రంగమ్మ, ఆయా వార్డుల నేతలు వీరేష్, ఎల్లప్ప, హరినాథ్‌రెడ్డి తదితరులు అభినందించారు.

గుత్తి రూరల్: మండలంలోని బసినేపల్లి, కరిడికొండ, వన్నేదొడ్డి, ధర్మాపురం, పెద్దొడ్డి గ్రామాలకు చెందిన 30 మంది వలంటీర్లు రాజీనామా చేశారు. గురువారం ఆయా గ్రామాలకు చెందిన వలంటీర్లు తమ రాజీనామా పత్రాలను ఎంపీడీఓ శ్రీనివాసులుకు అందజేశారు. అంతకు ముందు వలంటీర్లు వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు శ్రీనివాస్‌రెడ్డిని కలసి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వలంటీర్లు మాట్లాడుతూ గుంతకల్లు ఎమ్మెల్యేగా వై.వెంకట్రామిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించేందుకు రాజీనామా చేశామన్నారు. సంక్షేమ పథకాలు ఇంటింటికీ చేరాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి సీఎం కావాలన్నారు.

జగన్‌తోనే జనరంజక పాలన


ప్రచారం చేస్తున్న ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి

పామిడి: జనరంజక పాలన అందించిన జగన్‌ను మరోసారి సీఎం చేసుకుందామని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. గురువారం స్థానిక 3, 4 వార్డుల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ప్రజలు నీరాజనం పలికారు. 3వ వార్డుకు సంబంధించి నాయీబ్రహ్మణ కాలనీ, వీకే ఆదినారాయణరెడ్డి కాలనీ, చైతన్యకాలనీ, వెంగమనాయుడు కాలనీలో ఆయన ప్రచారం చేశారు. సీబీ మంజునాథ్‌రెడ్డి ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీకి ఓటు వేయాలని కోరారు. 4వ వార్డుకు సంబంధించి అంబేడ్కర్ కాలనీ, దుర్గమ్మవీధి, పామిడి పీఎండీ కాలనీలో ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి ముమ్మర ప్రచారం చేపట్టారు. ఆయన ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. వారు మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి రెండుకళ్లుగా పాలన అందించిన ఘనత సీఎం జగన్‌దేనన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు, ప్యాకేజీ దత్తపుత్రుడు పవన్‌కళ్యాణ్‌ను, బీజేపీ నాయకుల కల్లిబొల్లి మాటలను నమ్మొద్దన్నారు. ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న వైఎస్సార్‌సీపీని తిరిగి అధికారంలోకి తెచ్చి, గుంతకల్లు ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలంటూ వారు ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ, రూరల్ కన్వీనర్లు జోజోడే కుమార్, కే నారాయణరెడ్డి. ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి, కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎల్.మధుసూధన్‌రెడ్డి, గుత్తి మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి, ఓసీ సంఘం డైరెక్టర్ కుమ్మెత లక్ష్మి, బీసీ సెల్ పట్టణ కన్వీనర్ చీమల నగేష్, బోయ రామచంద్ర, అనుంపల్లి సూరి, వార్డు ఇన్‌చార్జులు సీ అబ్దుల్ రజాక్, ఈశ్వర్‌రెడ్డి, సుధాకర్, షామీర్, రాజు, శివ తదితరులు పాల్గొన్నారు.